క్లుప్తంగా

ప్రతిభ చూపాలి



మహబూబాబాద్ అర్బన్: విద్యార్థులు చదువుతోపాటు అన్నిరంగాల్లో ప్రతిభ చూపాలని డీఈఓ రామారావు అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం జిల్లాస్థాయి పోస్టర్ తయారీ పోటీలను నిర్వహించగా డీఈఓ హాజరై మాట్లాడారు. నందిని ప్రథమ బహుమతి, పవన్ సాయి ద్వితీయ బహుమతి, లక్ష్మీప్రసన్న తృతీయ బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా క్వాలిటీ కోఆర్డినేటర్ చంద్రశేఖర్ ఆజాద్, కన్వీనర్ సుధాకర్, హెచ్ఎం సిరినాయక్, సీఆర్‌పీ ఉప్పలయ్య పాల్గొన్నారు.

విజయవంతం చేయండి

నెహ్రూసెంటర్: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందులో జూలై 21న జరిగే ప్రగతిశీల ఆటో మోటార్ వర్కర్స్ ఫెడరేషన్ (ఐఎఫ్‌టీయూ అనుబంధం) రాష్ట్ర 5వ మహాసభలను విజయవంతం చేయాలని ఫెడరేషన్ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి యాకాంబ్రం పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో మహాసభల పోస్టర్లను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో మోటారు రంగంలో పని చేస్తున్న కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి కార్మికులకు ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు వేణు, వెంకన్న, లింగమూర్తి, వీరన్న పాల్గొన్నారు.

అలంకరణలో స్వామివారు



కురవి: ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని భద్రకాళీ సమేత శ్రీ వీరభద్ర స్వామి వారు శుక్రవారం శాకాంబరీ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.

వర్షానికి కూలిన ఇల్లు



గార్ల: మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు శుక్రవారం బుద్ధారం గ్రామంలో ఉప్పరవెల్లి వెంకటేష్ ఇంటి గోడలు కూలి నేలమట్టమయ్యాయి. రెక్కాడితే డొక్కాడని బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకొని ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

సన్మానం



మహబూబాబాద్ అర్బన్: నేటి సమాజానికి గిరిజన సామాజిక చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు, రిటైర్డ్ హెచ్ఎం గుగులోత్‌కిషన్ నాయక్ అందరికి స్ఫూర్తిదాయకమని ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు లావుడియా రామునాయక్ అన్నారు. ఇటీవల హెచ్ఎం కిషన్ నాయక్ పదవి విరమణ చేశారు. ఈమేరకు సంఘం ఆధ్వర్యంలో కిషన్‌నాయక్‌ను సన్మానించారు.

ఆర్థికభారం పడకుండా సరఫరా చేయాలి



మహబూబాబాద్ రూరల్: డీలర్లపై ఆర్థికభారం పడకుండా యూరియా సరఫరా చేయాలని కోరుతూ ఎమ్మెల్యే మురళీనాయక్‌కు శుక్రవారం జిల్లా ఫర్టిలైజర్ అసోసియేషన్ బాధ్యులు వినతిపత్రం అందజేశారు. సంఘం జిల్లా కన్వీనర్ ఓలం రమేష్, కోకన్వీనర్ వేమిశెట్టి సోమయ్య మాట్లాడుతూ.. యూరియా కొన్నప్పుడు అదనపు భారంగా రవాణా చార్జీలు భరించాల్సిన పరిస్థితి ఉందన్నారు. వ్యవసాయ శాఖ అధికారులతో మాట్లాడి డీలర్లపై భారం పడకుండా యూరియా సరఫరా చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రతాపని పాండురంగయ్య, ఓలం వీరభద్రం, చంద్రయ్య, వెంకన్న, వీరన్న, దినేష్, వినయ్ పాల్గొన్నారు.

వీఓఏల సమస్యలు పరిష్కరించాలి

మహబూబాబాద్ రూరల్: వీఓఏల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యే మురళీనాయక్‌కు ఐకేపీ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం వినతిపత్రం అందజేశారు. సంఘం జిల్లా అధ్యక్షురాలు నీలం కృష్ణవేణి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సుధాకర్ మాట్లాడుతూ.. వీఓఏలకు గ్రేడింగ్‌తో సంబంధం లేకుండా వేతనాలు తమ వ్యక్తిగత ఖాతాలకు ఇవ్వాలన్నారు. వీఓఏలకు రూ.10లక్షల బీమా సౌకర్యం కల్పించాలన్నారు. కార్యక్రమంలో పవన్, ఆశ, నారాయణ, లలిత, శ్రీలత, రాజు, వీరలక్ష్మి, కామాక్షి, శోభ, వీరన్న పాల్గొన్నారు.

గుడుంబా స్థావరాలపై దాడులు



కురవి: సీరోలు శివారు రేకుల తండాలో గుడుంబా స్థావరాలపై దాడులు చేస్తున్న పోలీసులు



డోర్నకల్: హూన్యాతండాలో..



తొర్రూరు రూరల్: గున్యాతండాలో..

కురవి: కురవి మండలం బలపాల శివారు లింగ్యా తండాలో గుడుంబా స్థావరాలపై కురవి ఎస్సై బైరు గోపి ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి బెల్లం పానకాన్ని పారబోశారు. అలాగే సీరోలు శివారు రేకుల తండాలో సీరోలు ఎస్సై విజయ్‌రాం కుమార్ ఆధ్వర్యంలో బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. గుడుంబా విక్రయిస్తున్న మండలంలోని లింగ్యాతండాకు చెందిన ఆరుగురిని శుక్రవారం తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు ఎస్సై గోపి తెలిపారు.

డోర్నకల్: మండలంలోని హూన్యాతండాలోని పలు ఇళ్లపై డోర్నకల్ పోలీసులు శుక్రవారం దాడులు నిర్వహించారు. డోర్నకల్ సీఐ బి.ఉపేందర్‌రావు ఆధ్వర్యంలో తండాలోని పలు ఇళ్లతో పాటు వ్యవసాయ భూముల్లో తనిఖీలు నిర్వహించి పెద్ద ఎత్తున బెల్లం పానకాన్ని గుర్తించి ధ్వంసం చేశారు. సుమారు 5వేల లీటర్ల పానకాన్ని ధ్వంసం చేసి 10 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నారు. ఒకరిపై కేసు నమోదు చేశారు. కార్యక్రమంలో ఎస్సై తిరుపతి, సిబ్బంది పాల్గొన్నారు.

కేసముద్రం: మండలంలోని ధన్నసరి గ్రామ శివారు రేకులతండాలో 200 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. 15 లీటర్ల సారాను స్వాధీనం చేసుకుని, ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వంశీధర్ శుక్రవారం తెలిపారు

గూడూరు: మండలంలోని చిన్న ఎల్లాపురం, కారం పాడితండాల్లో 600 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసి 20 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై నగేష్ శుక్రవారం తెలిపారు.

గార్ల: మండలంలోని పూమ్యాతండాకు చెందిన దుగ్గిరాల సరస్వతి ఇంట్లో అక్రమంగా 8 లీటర్ల గుడుంబాను నిల్వచేసి అమ్ముతుండగా పోలీసులు దాడి చేసి గుడుంబాను స్వాధీనం చేసుకొని ఆమెపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై జీనత్‌కుమార్ శుక్రవారం తెలిపారు.

నెల్లికుదురు: మండలంలోని తారాసింగ్‌బావి తండా శివారు కీమానాయక్ తండా, మధనతుర్తి శివారు టీక్యా తడాలో 300లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి 40లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు. బానోతు నంద, గుగులోతు పాపలపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై క్రాంతికిరణ్ తెలిపారు.

తొర్రూరు రూరల్: మండలంలోని గున్యా తండాలో దాడులు చేయగా 300 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసి, 15 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నారు. బానోతు రాజు, రమేష్, రగ్యాపై కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. దాడుల్లో పోలీస్ కానిస్టేబుల్స్ సాయికిరణ్, సాయి కృష్ణ, రాజు, శ్రీనివాస్, తిరుమలేష్ పాల్గొన్నారు.

దంతాలపల్లి: మండలంలోని తూర్పుతండా గ్రామ పంచాయితీ రేఖ్యా తండాలో పక్క బానోత్ హరిలాల్, జ్యోతిల ఇళ్లలో సోదాలు చేయగా 10లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకొని, 200 లీటర్ల బెల్లంపానకం ధ్వంసం చేసినట్లు ఎస్సై రాజు శుక్రవారం తెలిపారు. వారి కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నాడు.

వరద.. బురద..



మరిపెడ: రామవిలాస్ వీధిలో దుస్థితి



మరిపెడ: సెయింట్ అగస్టీయన్ స్కూల్ దారిలో..



డోర్నకల్: యాదవనగర్‌లో నిలిచిన వరదనీరు

మరిపెడ: వర్షం వస్తే చాలు వీధుల్లో నడువలేని పరిస్థితిలో మరిపెడ మున్సిపాలిటీలో చోటుచేసుకుంది. మున్సిపాలిటీలోని సెయింట్ అగస్టీయన్ స్కూల్, పూలబజార్, రామవిలాస్ వీధి, గోపాల్‌రావుపేట తదితర వీధులలో నీరు నిలిచి ప్రజలు నడువలేని పరిస్థితిలో ఉన్నారు. నిత్యం రద్దీగా ఉండే కమర్షియల్ వీధిలో రోడ్డు సౌకర్యం లేకపోవడం విచారకరం. సెయింట్ అగస్టీయన్ పాఠశాలకు వెళ్లే దారి బురదమయం కావడంతో విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. గోపాల్‌రావుపేటలో ఇదే పరిస్థితి. పాలకులు స్పందించి రోడ్డు, సైడుకాల్వలు నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

డోర్నకల్: ప్రతీ రోజు వర్షాలు పడుతుండటంతో మున్సిపాలిటీ పరిధిలోని యాదవనగర్‌లోని పలు వీధుల్లో రోడ్లు బురుదమయంగా తయారయ్యాయి. రోడ్ల నిర్మాణం సక్రమంగా జరగకపోవడంతో గుంతలు ఏర్పడ్డాయి. దుర్గంధం వెదజల్లుతుండటంతో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తాం

● ఎమ్మెల్యే భూక్యా మురళీనాయక్

మహబూబాబాద్: విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ఎస్ఎస్‌వీఎల్ ఫంక్షన్ హాల్‌లో సంఘం మధ్యంతర కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యేను సంఘం బాధ్యులు ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జిల్లా కేంద్రంలో వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. విశ్రాంత ఉద్యోగులు ఆరోగ్యకార్డుపై అన్ని అస్పత్రుల్లో ఉచితంగా వైద్య సౌకర్యం పొందేలా చేయడం కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు మైస నాగయ్య, మోహన్, ప్రభాకర్, సోమయ్య, వెంకట్రాం నర్సయ్య, గోపాల్‌రెడ్డి, కిష్టయ్య, వెంకట్‌రెడ్డి, సోమయ్య, వెంకటయ్య పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ..



మహబూబాబాద్: మాట్లాడుతున్న ఎమ్మెల్యే మురళీనాయక్

మహబూబాబాద్ రూరల్: పట్టణంలోని 34వ వార్డులో ఇటీవల గుండెపోటుతో మృతిచెందిన గొంగళ్ల వెంకటయ్య కుటుంబాన్ని ఎమ్మెల్యే మురళీనాయక్ శుక్రవారం పరామర్శించారు. 26వ వార్డు సిగ్నల్ కాలనీ నాయకులు గాడిపెల్లి ఎల్లయ్య మృతిచెందగా బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించి, 50 కిలోల బియ్యం అందజేశారు. అదేవిధంగా అదే కాలనీకి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పునగంటి రాము బ్రెయిన్ స్ట్రోక్ కారణంగా మృతిచెందడంతో మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలి

డోర్నకల్: రెండున్నరేళ్లు నిండిన పిల్లల్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని ఐసీడీఎస్ డోర్నకల్ సర్కిల్ సూపర్‌వైజర్ నీరజారాణి కోరారు. అమ్మ మాట- అంగన్‌వాడీ బాట కార్యక్రమంలో భాగంగా డోర్నకల్ సర్కిల్ పరిధిలోని న్యూ నెహ్రూస్ట్రీట్, టంకుతండా, కిరీటాపురం, జయపురం అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కర్యకర్తలు ఎల్లాబాయి, విజయలక్ష్మి, కళావతి పాల్గొన్నారు.

గార్ల: అమ్మ మాట-అంగన్‌వాడీ బాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గార్లలోని పుట్టకోట బజారు అంగన్‌వాడీ కేంద్రంలో క్లీనింగ్ కార్యక్రమం చేపట్టారు. అదే విధంగా కిచెన్ గార్డెన్‌లో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సంపూర్ణ, అంగన్‌వాడీ టీచర్లు సరిత, సరస్వతీ పాల్గొన్నారు.

కురవి: మండలంలోని నల్లెల్ల గ్రామంలో అంగన్‌వాడీ టీచర్లు, చిన్నారుల ఆధ్వర్యంలో శుక్రవారం అమ్మ మాట-అంగన్‌వాడీ బాట కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో టీచర్లు ఉపేంద్ర, సుభద్ర, అనసూర్య, ఆయాలు పాల్గొన్నారు

అలరించిన 'బాల భారతం'



బాల భారతం నాటిక ప్రదర్శిస్తున్న బాలలు

తొర్రూరు: భారత ఇతిహాసాల్లో ఒకటిగా చెప్పుకునే మహా భారతాన్ని నాటిక రూపంలో ప్రదర్శించి బాలనటులు ఆకట్టుకున్నారు. నవ కళాభారతి ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో డివిజన్ కేంద్రంలోని నితిన్‌భవన్‌లో 'బాల భారతం' పేరిట నాటిక ప్రదర్శన చేపట్టారు. వందేమాతరం ఫౌండేషన్‌లోని కలాం-100 విద్యార్థులు మహా భారతంలోని పాత్రలు సాక్షాత్కరించేలా నటించారు. వందేమాతరం ఫౌండేషన్ డైరెక్టర్ తక్కెళ్లపల్లి రవీంద్ర మాట్లాడుతూ.. తెలుగు నాటిక రంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో ఎంఎన్‌ఓ మహంకాళి బుచ్చయ్య, రాజేందర్‌రెడ్డి, రాజు, ప్రతినిధులు రాయిపల్లి యాకయ్య, కస్తూరి పులేందర్, ఇమ్మడి రాంబాబు, మహేందర్‌రెడ్డి, కిరణ్, దర్గయ్య, తదితరులు పాల్గొన్నారు.

వీధి కుక్కలను నియంత్రించాలి

మరిపెడ రూరల్: గిరిపురం గ్రామంలో విచ్చల విడిగా సంచరిస్తూ పశువులు, ప్రజలపై దాడి చేసి భయభ్రాంతులకు గురిచేస్తున్న వీధి కుక్కల గుంపులను నియంత్రించాలని అదేగ్రామానికి చెందిన అంబేడ్కర్ యువసేన సంఘం సభ్యులు కోరారు. సంఘం ఆధ్వర్యంలో కార్యదర్శికి శుక్రవారం వినితి పత్రాన్ని అందజేశారు. నాగరాజు, వంశీ, శ్రీకాంత్, గోపరాజు, గోపాలకృష్ణ, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

చిల్డ్రన్ హోంకు బాలిక తరలింపు



చిల్డ్రన్స్ హోంకు తరలిస్తున్న లయన్స్‌క్లబ్ బాధ్యులు

కురవి: చిన్న తనంలోనే తల్లిని కోల్పోయి.. అనారోగ్యంతో తండ్రి బాధపడుతుండగా అనాథగా మారి ఆలనపాలన చూసే నాథుడు లేని దివ్యాంగురాలి విషయం తెలుసుకున్న మహబూబాబాద్ లయన్స్ క్లబ్ శుక్రవారం అక్కున చేర్చుకుంది. కురవి మండలం మోద్గులగూడెం గ్రామానికి చెందిన నేలమారి ఉప్పలయ్య-నీలవేణి దంపతుల కుమార్తె దివ్యాంగురాలు శ్రావణి. కొన్నేళ్ల క్రితం తల్లి నీలవేణి మృతి చెందింది. శ్రావణి ఆలనపాలన తండ్రి చూస్తున్నాడు. తండ్రి ఉప్పలయ్య ఈ మధ్య కాలంలో అనారోగ్యంతో బాధపడుతుండగా బాలిక ఆలనాపాలన చేసేవారు లేరు. మహబూబాబాద్ లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు యాళ్ల మురళీధర్‌రెడ్డి సమస్యను సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ డాక్టర్ నాగవాణి దృష్టికి తీసుకెళ్లాడు. శుక్రవారం నాగవాణి ప్రత్యేక వాహనాన్ని సమకూర్చగా హైదరాబాద్‌లోని మేడ్చల్‌లోని క్రిస్టోజ్ చిల్డ్రన్స్ హోంకు తరలించారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ జోన్ చైర్మన్ రావుల రవిచందర్‌రెడ్డి, సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ నాగవాణి, సభ్యుడు డేవిడ్, లయన్స్‌క్లబ్ సెక్రటరీ అశోక్‌రెడ్డి, కోశాధికారి సిద్ధార్థ, సభ్యులు శ్రీనివాస్, రమేష్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సేవలు అభినందనీయం



తొర్రూరు రూరల్: పోలెపల్లిలో ఉపాధ్యాయులకు సన్మానం

మహబూబాబాద్ రూరల్: మండలంలోని కొమ్ముగూడెం ఎంపీపీఎస్ పాఠశాలలో బదిలీపై వెళ్లిన హెచ్ఎం హలావత్ శంకర్, ఉపాధ్యాయుడు రఫీక్ వీడ్కోలు సమావేశం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం సోమ శివలక్ష్మి, ఉపాధ్యాయుడు సోమ రవి, పాల్గొన్నారు.

తొర్రూరు రూరల్: విద్యారంగంలోని ఉపాధ్యాయుల సేవలు ఎప్పటికి మరచిపోలేనివని ఎంపీడీఓ సిలార్ సాహెబ్ అన్నారు. శుక్రవారం మండలంలోని పోలెపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులుగా పని చేసి బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు కవిత, హరితలను సత్కరించారు. కార్యక్రమంలో హెచ్ఎం విమలాదేవి, ఎస్ఎంసీ చైర్మెన్ ఏల్లమ్మ, ఉపాధ్యాయులు స్వాతి, కరుణాకర్, బీమా, శ్రీనివాస్, గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.

కేసముద్రం: మండలంలోని నర్సింహులగుడెంజీపీలో గల ప్రాథమిక పాఠశాలలో బదిలీపై వెళ్తున్న హెచ్ఎం కొడిపాక రమేష్‌కు శుక్రవారం ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం ఎన్నం భాస్కర్, పెరుమాండ్ల ప్రభాకర్, పెనుగొండ జెడ్పీహైస్కూల్ హెచ్ఎం యాదగిరి పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



మహబూబాబాద్ రూరల్: క్షీరాభిషేకం చేస్తున్న రైతులు

మహబూబాబాద్ రూరల్: రుణమాఫీ అమలును పురస్కరించుకుని మండలంలోని వీఎస్.లక్ష్మీపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కమిటీ ఆధ్వర్యంలో సీఎం చిత్రపటానికి శుక్రవారం క్షీరాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ గ్రామ అధ్యక్షుడు మీసాల వెంకన్న, నర్సయ్య, యాదగిరి, లింగన్న, పాపయ్య, సత్యనారాయణ, సురేష్ పాల్గొన్నారు.

మరిపెడ రూరల్: మండలంలోని మండలంలోని వీరారం గ్రామంలో సీఎం రేవంత్‌రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు చిత్ర పటాలకు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు బానోతు హరిసింగ్, ఉపాధ్యక్షుడు యాదగిరి, రాంచంద్రునాయక్, లింగయ్య పాల్గొన్నారు.

డోర్నకల్: మండలంలోని గొల్లచర్ల, చిలుకొయ్యలపాడు గ్రామంలో రైతులు సీఎం, ఎమ్మెల్యే చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, ఉపేందర్, నాగేశ్వర్‌రావు, వెంకన్న, లక్ష్మినారాయణ, శ్రీను, వీరన్న, రాందాస్ పాల్గొన్నారు.

దంతాలపల్లి: మండలంలోని దాట్ల గ్రామంలో సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మినేని సతీష్, గ్రామ శాఖ అధ్యక్షుడు గుండాల ఐలయ్య, సహకార సంఘం చైర్మన్ రాము, శ్రీను, వెంకటనారాయణ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

బీసీ 'ఏ'లోకి మార్చాలి

డోర్నకల్: ముదిరాజ్‌లను బీసీ-డీ నుంచి బీసీ-ఏలోకి మార్చాలని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గొడుగు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఎన్టీఆర్ విగ్రహం నుంచి రైల్వే స్టేషన్ మీదుగా తహసీల్దరు కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి తహసీల్దారు కృష్ణవేణికి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నీలం దుర్గేష్, జిల్లా ఉపాధ్యక్షుడు మారబోయిన రాంభద్రం, మండల అధ్యక్షుడు నీలం కృష్ణ, ఉపాధ్యక్షులు రెడ్డబోయిన శంకర్ పాల్గొన్నారు.

మరిపెడ: ముదిరాజ్‌లను బీసీ ఏలో చేర్చాలని ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు చల్లా సహదేవ్ కోరారు. ఈ మేరకు ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ సైదులుకు వినతిపత్రం అందజేశారు.

పారిశుద్ధ్య పనుల పరిశీలన

తొర్రూరు రూరల్: గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ్య నివారణకు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నట్లు ఎంపీడీఓ సీలార్ సాహెబ్ అన్నారు. శుక్రవారం మండలంలోని వెంకటాపురం గ్రామాన్ని సందర్శించి, పారిశుద్ధ్య నివారణకు కొనసాగుతున్న పనులను పరిశీలించారు.

ప్రమాదవశాత్తు బైక్ దగ్ధం



కేసముద్రం: రోడ్డు పక్కన ఆపిన బైక్‌లో ప్రమాదవశాత్తు మంటలు వచ్చి బైక్ దగ్ధమైన సంఘటన ఇనుగుర్తి మండలం కోమటిపల్లి గ్రామ సమీపంలో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కోమటిపల్లి గ్రామానికి చెందిన ఉమ్మగాని వెంకన్న అనే వ్యక్తి తన భార్యతో కేసముద్రానికి వచ్చి, తిరిగి ఇంటికి బయలుదేరాడు. ఈ క్రమంలో మార్గమధ్యలో రోడ్డు పక్కన బైక్ ఆపి ఫోన్‌లో మాట్లాడుతుండగా, ఒక్కసారిగా బైక్ సైలెన్సర్ వద్ద పొగలు వస్తుండటంతో దూరంగా వెళ్లారు. మంటలు వ్యాపించడంతో అక్కడున్న వారంతా మంటలను ఆర్పే ప్రయత్నం చేసినప్పటికీ బైక్ పూర్తిగా దగ్ధమైంది.

వైద్యశిబిరం

కేసముద్రం: మండలంలోని తావుర్యాతండా జీపీ శివారు ముత్యాలమ్మతండాలో శుక్రవారం ఇనుగుర్తి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు. అనంతరం ఫ్రైడే డ్రైడే సందర్భంగా తండాలోని ఇంటింటికి వెళ్లి వైద్య బృందం పరిసరాలను పరిశీలించారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ సురేష్, ఎంఎల్‌హెచ్‌పీ ప్రత్యూష, హెల్త్‌అసిస్టెంట్ శ్రీనివాస్, హెచ్‌వీ కృష్ణకుమారి, ఎఎన్ఎం యాకమ్మ, ఆశలు పాల్గొన్నారు.

గార్ల: మండలంలో విషజ్వరాలు విజృంభించడంతో గ్రామాల్లో వైద్యసిబ్బంది శుక్రవారం వైద్య శిబిరాలు ఏర్పాటు చేసినట్లు సీహెచ్‌ఓ సక్కుబాయి తెలిపారు. హెచ్ఎస్ ఇస్మాయిల్‌బేగ్, ఏఎన్ఎంలు లలిత, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

నిధులు విడుదల చేయాలి

కురవి: కేజీబీవీ పాఠశాలలకు ప్రభుత్వం వెంటనే నిధులను విడుదల చేయాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని కేజీబీవీ, నేరడ, తట్టుపల్లి, కురవి పాఠశాలల్లో యూటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, బాలరాజు, అష్మత్‌పాషా పాల్గొన్నారు.

గుంతల పూడ్చివేత

కురవి: సీరోలు మండల పరిధిలోని ఉప్పరిగూడెం శివారు 365/ఏ జాతీయ రహదారిపై ఏర్పడిన గుంతలను సీరోలు ఎస్సై విజయ్‌రాంకుమార్ నేతృత్వంలో శుక్రవారం గుంతలను సిమెంట్‌తో పూడ్చివేయించారు. అలాగే కురవి మండల పరిధిలోని కొత్తూరు(జీ), రాజోలు-బలపాల గ్రామాల నడుమ ఉన్న రహదారులపై ఏర్పడిన గుంతలను శుక్రవారం కురవి ఎస్సై బైరు గోపి పరిశీలించారు.

పత్తిపంటలో సస్యరక్షణ చర్యలపై అవగాహన

గార్ల: పత్తిపంటలో సస్యరక్షణ చర్యలపై రైతులకు మండల వ్యవసాయ అధికారి కావటి రామారావు అవగాహన కల్పించారు. శుక్రవారం మండలంలోని పినిరెడ్డిగూడెం గ్రామ సమీపంలోని ఓ రైతు పత్తిపంటలో ఆయన క్షేత్ర ప్రదర్శన చేశారు. క్షేత్ర ప్రదర్శనలో ఏఓ వెంట ఏఈఓ ప్రశాంత్, రైతులు ఇందుర్తి వెంకట్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలకు చేయూత అందించాలి

పెద్దవంగర/తొర్రూరు రూరల్/పెద్దవంగర: సేవా కార్యక్రమాలకు చేయూత అందించాలని లయన్స్ క్లబ్ జిల్లా మాజీ గవర్నర్ తమ్మెర లక్ష్మీనరసింహ రావు అన్నారు. లయన్ లక్ష్మీనరసింహరావు జన్మదినాన్ని పురస్కరించుకుని లయన్స్‌క్లబ్ ఆఫ్ సేవా తరుణి అధ్యక్షురాలు మాదవపెద్ది వాణి ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని చిట్యాల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ శారద, జోన్ చైర్‌పర్సన్ రేవూరి శ్రీదేవి, కార్యదర్శి రాధిక, హెచ్ఎంలు రమేష్, వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయుడు హరిసింగ్‌లు పాల్గొన్నారు.

కుటుంబ కలహాలతో ఆత్మహత్య

నర్సింహులపేట: మండలంలోని లోక్యాతండా జీపీ పరిధిలోని పొండ్యాతండాకు చెందిన గుగులోతు సుదర్శన్(34) అనే వ్యక్తి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్సై గండ్రాతి సతీష్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.. సుదర్శన్ కుటుంబ కలహాలతో మద్యానికి బానిసై జీవితం మీద విరక్తి చెంది శుక్రవారం ఇంట్లో ఉన్న ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడికి భార్య, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. మృతుడి తల్లి కోమిటి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

చెట్టుపై నుంచి పడి యువకుడి మృతి

మరిపెడ: చెట్టుపైనుంచి పడి ఓ యువకుడు మృతి చెందిన సంఘటన మరిపెడ మున్సిపాలిటి పరిధిలో శుక్రవారం చోటుచేసుకుంది. మరిపెడకు చెందిన చీచల కేశవులు(30) చెట్టుపై ఎక్కి కొమ్మలు నరుకుతుండగా ప్రమాదవశాత్తు కిందపడిపోయాడు. దీంతో గాయాలు కాగా చికిత్స నిమిత్తం ఖమ్మం ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. మృతుడికి భార్య ఉంది.

దోమల నివారణకు చర్యలు చేపట్టాలి



మరిపెడ రూరల్: ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున దోమలకు తావు లేకుండా మండలంలోని అన్ని గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టి దోమల నివారణకు చర్యలు చేపట్టాలని ఎంపీడీఓ రామారావు అన్నారు. మరిపెడ మండలం గాలివారిగూడెం, అబ్బాయిపాలెం గ్రామాల్లో శుక్రవారం ఎంపీడీఓ పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ సిబ్బందికి పలు సూచనలు చేశారు ఉపకేంద్రాల్లో ఆరోగ్య కార్యకర్తలు గ్రామాలు, తండాలు తిరుగుతూ మందులు అందించాలని సూచించారు. ఈ సమావేశంలో కార్యదర్శి శ్రీలక్ష్మి, కారోబార్ యాదగిరి, ఫీల్డ్ అసిస్టెంట్ రాయల రవి, ఏఎన్ఎం బోడ విజయ పాల్గొన్నారు.